


19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 23 ఫిబ్రవరి 2026 పేజీలు 8


## పుట్టెడు కష్టాల్లో

# ప్రభుత్వ హాస్టల్స్

- హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలి
- విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయాలి
- 150 బీసీ కాలేజీ హాస్టల్స్, 100 బిసి గురుకుల పాఠశాలలను మంజూరు చేయాలి
- ప్రతి బీసీ కుటుంబానికి రూ. 20 లక్షల సబ్సిడీ రుణాలు ఇవ్వాలి
- బీసీ విద్యార్థుల విదేశీ విద్యకు స్టైఫండ్ ఇవ్వాలి
- రూ.8500 కోట్ల ఫీజు బకాయిలను చెల్లించాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సొంత భవనాలు లేక పుట్టెడు కష్టాల్లో ప్రభుత్వ హాస్టల్లు నడుస్తున్నాయని, బీసీలకు బడ్జెట్లో రూ . 25 వేల కోట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఏట రూ. 20 వేల కోట్లు ఎన్నికల వాగ్దానం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇవ్వాలని అన్నారు. ఆదివారం రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ల సతీష్ అధ్యక్షతన జరిగిన విద్యార్థుల సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ తో కలిసి ఆర్ కృష్ణయ్య ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. గత రెండు ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు కేవలం రూ .10 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని అన్నారు. 21 బీసీ కులాల కార్పొరేషన్లు ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో ఎనిమిది వేల కోట్లు కేటాయించాలని చెప్పారు. రాష్ట్రంలో హాస్టళ్లు ప్రారంభించి 27 ఏళ్లు గడిచిన, ఒక్కదానికి కూడా సొంత భవనం లేదని వాపోయారు. కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లించాలని అన్నారు.

మిగతా 2లో



### మూసి సుందరీకరణ నోటీసులపై

# నిరసనకు సంఘీభావం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్: మూసి సుందరీకరణ కార్యక్రమం పేరుతో ఇళ్లు, అపార్ట్మెంట్ల తొలగింపుకు జారీ చేసిన నోటీసులపై ఎంపీఆర్ అపార్ట్మెంట్ వాసులు వ్యక్తం చేస్తున్న నిరసనకు ప్రజాప్రతినిధులు సంఘీభావం తెలిపారు. మాజీ మంత్రి టి. హరీశ్ రావుతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నివాసితుల ఆందోళనలను ప్రభుత్వం గౌరవించాలని, పునరావాసం, న్యాయమైన పరిష్కారం వంటి అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రజల ఇళ్ల విషయంలో తొందరపాటు చర్యలు అనర్థాలకు దారి తీస్తాయని అభిప్రాయపడ్డారు. నివాసితులు తమ సమస్యలను వివరించగా, నాయకులు వారికి మద్దతుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.

# దోమలతో నిద్రలేని రాత్రులు

## గంగారం పెద్ద చెరువు కాలుష్యంపై ప్రజల ఆగ్రహం

చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గంగారం పెద్ద చెరువు తీవ్ర కాలుష్యానికి గురై, దోమల పెంపక కేంద్రంగా మారడంతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చందానగర్, దీప్తిశ్రీనగర్, అన్నపూర్ణ ఎన్క్లేవ్, శిల్పా ఎన్క్లేవ్, ఫ్రెండ్స్ కాలనీ, ఇక్రిశాట్ కాలనీ, అర్జున్ రెడ్డి కాలనీ, శుభోదయ కాలనీ, సురక్షా కాలనీ, అపర్ణ అపార్ట్మెంట్, పీజేఆర్ ఎన్క్లేవ్, కెఎస్ఆర్ లేఅవుట్, శ్రీరామ్ నగర్ కాలనీ, గౌతమి నగర్ కాలనీ, గంగారం ఎస్సీ బస్తీ, రాజేందర్ రెడ్డి కాలనీ, వేమన రెడ్డి కాలనీ, భవానిపురం, శంకర్ నగర్, కైలాస్ నగర్, విద్యానగర్, జవహర్ కాలనీ, డిఫెన్స్ కాలనీ, వేముకుంట, సురక్ష హిల్స్, సత్య ఎన్క్లేవ్ తదితర దాదాపు 100 కాలనీల ప్రజలు దోమల సమస్యతో కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. చెరువు పూర్తిగా నిర్లక్ష్యానికి గురై, మురుగునీరు, చెత్త పేరుకుపోవడం తో దోమలు విపరీతంగా పెరిగాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 2లో



# జూబ్లీహిల్స్ ఎన్నికలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతాం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష
- హాజరైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్, గిడ్డంగుల ఛైర్మన్ రాయల




వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు నియోజకవర్గంలో మొదలైన అభివృద్ధి పనుల సమీక్ష సమావేశం ఆదివారం మధురానగర్ కాలనీ సామాజిక భవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతామన్నారు. మీకు మంచి యువ నాయకుడు, ప్రజల మనిషి, సహృదయుడు ఎమ్మెల్యేగా రావడం సంతోషకరమన్నారు. ప్రజా సంక్షేమం పట్ల ఎంతో శ్రద్ధ కలిగిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పర్యవేక్షణలో పెండింగ్‌లో ఉన్న పనులన్నీ కూడా పూర్తి చేయబడతాయని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు కీలక బాధ్యతలు అప్పగించారని, ఇందులో భాగంగా కృష్ణానగర్‌లో వరదనీటి సమస్య, రహమత్‌నగర్, కార్మిక నగర్ ప్రాంతాల్లో హైటెన్షన్ వైర్ల సమస్య, బోరబండ పీజేఆర్ సేవలకు గుర్తింపు తదితర పనులు ఉన్నాయని, వీటితోపాటు వెంగళరావునగర్ డివిజన్‌లో కూడా వివిధ అభివృద్ధి పనులు వీలైనంత త్వరలో పూర్తి చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల్లో నవీన్ యాదవ్‌ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఇంతకాలానికి ఒక మంచి నాయకుడు, యువ కిషోరం, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసే ఎమ్మెల్యేగా రావడం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. ఎల్లప్పుడూ ప్రజల మధ్యన ఉండే ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులన్నీ సాఫీగా సాగిపోతాయన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు బండి రమేష్, చిన్న శ్రీశైలం యాదవ్, మధురానగర్ సంక్షేమ సమితి ఇంచార్జి అధ్యక్షులు గంగారెడ్డి, ఇంచార్జి ప్రధాన కార్యదర్శి హన్మంతరావు, కోశాధికారి సుగుణ, ఇతర కార్యవర్గ సభ్యులు, వెంగళరావు నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిలకల వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్స్ పీహెచ్‌ఎన్ ప్రసాద్, అర్జున్, ట్రెసరర్ సునీత,




జాయింట్ సెక్రటరీ ధనుంజయరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ.శ్రీనివాస్, సోమ శ్రీనివాస్, శ్రీనివాస్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, జనరల్ సెక్రటరీ రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తేజ, కిశోర్, లక్ష్మణ్, మహేశ్, మనోజ్, రవికుమార్, వంశీ, నాయుడు, వినయ్, గౌస్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కాలనీలో బీఆర్ఎస్ నాయకుల నిరసన

- నత్త నడక కొనసాగుతున్న బాక్స్ డ్రైనేజీ పనులపై ఆగ్రహం
- బాక్స్ డ్రైనేజీ పనులు శరవేగంగా పూర్తి చేయాలి : అమీనుద్దీన్






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి ఆర్టీసీ కాలనీలో బాక్స్ డ్రైన్ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని తక్షణమే అధికారులు స్పందించి త్వరగా ఈ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్ కోరారు. శనివా రం ఆయన, స్థానికులతో కలిసి బాక్స్ డ్రైన్ పనులను జరుగుతున్న చోటే రోడ్డుపై బైఠా యించి, ఎస్ ఎన్ డీపీ పనులు నత్తనడ కను నిరసిస్తూ అధికారులకు వ్యతిరేకంగా నినా దాలు చేశారు. సమాచారం అందుకున్న మల్కాజిగిరి సర్కిల్ ఈఈ లక్ష్మణ్, ఎస్ ఎన్ డీపీ డీఈ అనురాధ, ఏఈ వశిష్ట తదితరులు సంఘటనా స్థలానికి చేరుకుని పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అమీనుద్దీన్, నత్తనడకన సాగుతున్న ఈ పనులపై అధికా రులను నిలదీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కాలనీలో గత ఆరు నెల లుగా బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులు నత్త నడ కన కొనసాగుతున్నాయని, ఈ పనుల కార ణంగా రోడ్డు పూర్తిగా మూసివేయటంతో స్థానికులు, ముఖ్యంగా స్కూల్ విద్యార్థులు, ఉద్యోగస్తులు అసౌకర్యానికి గురవుతున్నా రని తెలిపారు. ప్రధాన రహదారి వద్ద బాక్స్ డ్రైనేజీ పనులు చేపడుతుండటంతో ఆర్టీసీ బస్సుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. ఈ ప్రధాన రహదారి మూసి వేయడంతో స్థానికంగా వ్యాపారం నడవక పోవడంతో వ్యాపారస్తులు ఆర్థికంగా నష్టపోయి నెల నెల కిరాయిలు కూడా చెల్లిం చలేకపోతున్నారని ఆయన తెలిపారు. ప్రస్తు తం రంజాన్ మాసం కావడంతో ఉపవాసా లు చేపట్టిన ముస్లింలు, సెహ్రా, ఇఫ్తార్ సమ యంలో మసీదులకు, కుటుంబ సభ్యులతో కలిసి రాకపోకలు చేయడానికి ఇబ్బందిగా మారిందని తెలిపారు. ఈ పనులు వేగంగా పూర్తి కాకపోవడం, తాత్కాలిక మార్గాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకించి పవిత్ర రంజాన్ మాసంలో ప్రజల కు కలుగుతున్న అసౌకర్యాన్ని పరిగణనలోకి తీసుకుని,ఇకనైనా జీహెచ్ ఎంసీ అధికారులు తక్షణమే స్పందించి పనులను వేగవంతం చేయాలని అమీనుద్దీన్ డిమాండ్ చేశారు.

# ఆనంద్ బాగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అక్రమ అరెస్ట్ గర్హనీయం : బీజేపీ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కామారెడ్డికి బయలు దేరిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావును అక్రమం గా అరెస్టు చేయడం గర్హనీయమని మల్కా జిగిరి బీజేపీ నాయకులు మండిపడ్డారు. ఆదివారం రామచంద్రరావు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ ఆనంద్ బాగ్ క్రాస్ రోడ్ లో బీజేపీ నాయకులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి, ఆయనకు వ్యతిరేక ంగా నినాదాలు చేశారు. అనంతరం బీజేపీ నాయ కులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్భంధకాండ పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. కామారెడ్డి ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నేత కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఇంటిపై దాడి చేయటం అమానుషమన్నారు. ఎమ్మెల్యేకు సంఘీభావంగా బయలుదేరిన రాంచందర్ రావును, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ హౌజ్ అరెస్టు చేయడం అన్యాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని విమర్శించారు. బీజేపీ మేడ్చల్ జిల్లా ఉపా ధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆర్ కె శ్రీనివాస్, వినాయక్ నగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ క్యానం రాజ్యల క్ష్మి, జిల్లా కో కోశాధికారి జీడి.బాలచందర్ గౌడ్, సీనియర్ నాయకులు నరహరి తేజ, ఓంకార్, రాకేష్, ఓంప్రకాష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# దోమలతో నిద్రలేని రాత్రులు

**మొదటి పేజీ తరువాయి :** అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే తన పదవీకాలంలో చెరువు అభివృద్ధి కోసం సుమారు రూ.25 కోట్లు ఖర్చు చేసినట్లు చెబుతున్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితి చూస్తే అభివృద్ధి పనులు ఎక్కడ జరిగాయో కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, చెరువును కాలుష్యానికి వదిలేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడడం సరికాదని పేర్కొన్నారు. వెంటనే చెరువు శుభ్రపరిచి, దోమల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చందానగర్ బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సింధు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

# పుట్టెడు కష్టాల్లో ప్రభుత్వ హాస్టల్స్

**మొదటి పేజీ తరువాయి :** ఫీజు బకాయిలు రూ .8500 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. బీసీ కుల ఫెడరేషన్ల ద్వారా ప్రతి కుటుంబానికి రూ .20 లక్షల సబ్సిడీ రుణాన్ని మంజూరు చేయాలన్నారు . దీని కోసం బడ్జెట్లో రూ .13 వేల కోట్లు కేటాయించాలన్నారు. విదేశీ విద్యకు వెళ్లే బీసీ విద్యార్థుల అందరికీ స్టైఫండ్ చెల్లించాలని సూచించారు. బీసీల హామీలను నెరవేర్చకుంటే భవిష్య త్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు అనంతయ్య , రాజేందర్, శివకుమార్ యాదవ్, నిఖిల్ , డాక్టర్ చంద్రశేఖర్, భీమరాజు, వేణుమాధవ్ యాదవ్, నరేష్ గౌడ్ ,కృష్ణ, వినయ్ కుమార్ , విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టును ఖండిస్తూ ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేసిన బిజెపి నాయకులు




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : అక్రమ అరెస్టులతో ప్రభుత్వంపై వెళ్ళు వెతుతున్న నిరసన గళాన్ని ఆపలేరని హస్తినాపురం డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ అన్నారు. బాన్సువాడలో తీవ్రవాదుల రాళ్లదాడిలో నష్టపోయిన బాధితులను మరియు కామారెడ్డిలో కాంగ్రెస్ కార్యకర్తల దాడులకు గురైన బీజేపీ కార్యకర్తలను పరామర్శించేందుకు హైదరాబాద్ నుండి బయలుదేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎం. రామచంద్రరావుని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అందుకు నిరసనగా హస్తినాపురం చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు యువ మోర్చా అధ్యక్షుడు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అపోలో డయాగ్నోస్టిక్స్ 'టాక్స్ సేవర్' ప్రారంభం

## పన్ను ఆదాతో పాటు మెరుగైన ఆరోగ్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 2026: దేశవ్యాప్తంగా ఆదాయపు పన్ను ఫైలింగ్ సందడి సమీపిస్తున్న తరుణంలో అపోలో డయాగ్నోస్టిక్స్ అద్భుతమైన అవకాశాన్ని ముందుకు తెచ్చింది. ఆర్థిక ప్రణాళికను ఆరోగ్య రక్షణతో ముడిపెడుతూ ప్రత్యేకంగా 'టాక్స్ సేవర్' హెల్త్ ప్యాకేజీని ప్రారంభించింది. ఈ సందర్భంగా అపోలో డయాగ్నోస్టిక్స్ నేషనల్ టెక్నికల్ హెడ్, చీఫ్ పాథాలజిస్ట్ డాక్టర్ రాజేష్ బెంద్రే మాట్లాడుతూ రూ.4,250 విలువైన 75 రకాల పరీక్షలను కేవలం రూ.2,500 అందించడమే కాకుండా, ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80డీ కింద రూ.5,000 వరకు పన్ను మినహాయింపు పొందే వెసులుబాటును ఈ ప్యాకేజీ కల్పిస్తోందన్నారు. ఆర్థిక ప్రణాళిక, శారీరక ఆరోగ్యం మధ్య సమతుల్యతను పెంపొందించే లక్ష్యంతో ఉద్యోగ నిపుణులు తమ పన్ను బాధ్యతలను తగ్గించుకుంటూనే ముందస్తు ఆరోగ్య పరీక్షలకు ప్రాధాన్యత ఇచ్చేలా రూపొందించామని పేర్కొన్నారు. మధుమేహం, కిడ్నీ ప్రొఫైల్, లివర్ ప్రొఫైల్, బోన్ డెన్సిటి, హార్మోన్ ప్రొఫైల్ వంటి కీలకమైన పరీక్షలు కలవన్నారు. భారతదేశంలో అకాల మరణాలకు సుమారు 65 శాతం అంటువ్యాధులు కాని వ్యాధుల పెరుగుదల వల్లేనన్నారు. ఇది ముందస్తు జాగ్రత్తల అవసరాన్ని చాటి చెబుతుందన్నారు. గుండె జబ్బులు, దీర్ఘకాలిక మూత్రపిండాల సమస్యల వంటి జీవనశైలి వ్యాధుల నిశ్శబ్ద పురోగతిని అడ్డుకోవడానికి ముందస్తు పరీక్షలే మార్గమన్నారు. వ్యాధులను ముందుగా గుర్తించడం వల్ల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా, వ్యాధి ముదిరిన తర్వాత అయ్యే భారీ వైద్య ఖర్చుల నుంచి ఆర్థిక రక్షణ కూడా లభిస్తుందని పేర్కొన్నారు. ఈ టాక్స్ సేవర్ ప్యాకేజీని డిజిటల్‌గా లేదా దేశవ్యాప్తంగా ఉన్న అపోలోకు చెందిన ఐదు వేలకు పైగా కేంద్రాలలో బుక్ చేసుకోవచ్చున్నారు. దీనితో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఇంటి నుంచే రక్త నమూనాలను సేకరించే వెసులుబాటు ఉందన్నారు. ఆరోగ్య స్థితిని సులభంగా ట్రాక్ చేయడానికి 'ట్రెండ్ అనాలిసిస్'తో కూడిన స్మార్ట్ రిపోర్ట్స్ కలవన్నారు. చెన్నైలోని అపోలో 'డిజి-స్మార్ట్ సెంట్రల్ రిఫరెన్స్ లాబొరేటరీ' ద్వారా రోగులకు వేగవంతమైన రోగనిర్ధారణ ఫలితాలు అందుతాయని తెలిపారు.

# మాధవ్‌నగర్ కాలనీలో దీర్ఘకాలిక కరెంట్ సమస్యకు చెక్

## విద్యుత్ తీగలకు ఆనుకొని ఉన్న చెట్లను తొలగించిన సిబ్బంది



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : మాధవ్‌నగర్ కాలనీలో నెలకొన్న కరెంట్ సమస్య పరిష్కారంలో భాగంగా విద్యుత్ తీగలకు ఆనుకుని ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను ఆదివారం సిబ్బంది తొలగించారు. ఎలక్ట్రికల్ డీఈ రాజేందర్, బైరమలగూడ ఎలక్ట్రికల్ ఏఈ పర్వతాలు ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ సిబ్బంది సహకారంతో చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కారణంగా తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో పాటు ప్రమాదం సంభవించే అవకాశం ఉండటంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. చెట్ల కొమ్మలను పూర్తిగా తొలగించడం ద్వారా కాలనీలో విద్యుత్ సరఫరా సమస్యకు ఉపశమనం కలిగిందని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా మాధవ్‌నగర్ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఎన్నో రోజులుగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ఎలక్ట్రికల్ శాఖ అధికారులు మరియు జీహెచ్ఎంసీ సిబ్బందికి కాలనీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాలనీ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్పందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు రమ, విజయ్, సేనా రెడ్డి, ఉయ్యాల యాదయ్య గౌడ్, డాక్టర్ ప్రణీత్, కృష్ణసాగర్, సత్తయ్య, సాగర్ పాల్గొన్నారు. అలాగే జీహెచ్ఎంసీ ట్రీ కటింగ్ సూపర్వైజర్ ఆనంద్, ఎలక్ట్రికల్ లైన్‌మ్యాన్ ప్రవీణ్, మహేందర్, నరసింహ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దల జ్ఞాపకార్థం అనాథ విద్యార్థి గృహంలో అన్నదానం

## కార్యక్రమంలో పాల్గొన్న అవయవదాన ప్రతినిధులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చిత్రా లే అవుట్ అనాథ విద్యార్థి గృహంలో విద్యార్థులకు చాపరాల ఇందిర తన పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేశారు. చాపరాల లక్ష్మి నరసింహదాసు, చాపరాల రాఘవమ్మ, చాపరాల శ్రీనివాస కుమారి, చాపరాల విజయకృష్ణ ల జ్ఞాపకార్థంగా అన్నదానం నిర్వహించినట్లు చాపరాల ఇందిర తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జరిగిన సమావేశంలో స్పెక్ట్ – అవయవదాన సభ్యులు మాట్లాడుతూ శరీరదాన, అవయవ దాన తెలంగాణ ఉపాధ్యక్షులు పిట్టల అంజయ్య, ఉపాధ్యక్షులు చాపరాల ఇందిరలు అవయవ దాన విల్లు రాసిన వి. నాగమణి, స్పెక్ట్ కార్యకర్త ఎ. రజిని, రచయిత ఆర్. చంద్రశేఖర్‌రావులు అవయవదాన గురించి వివరించారు. మనిసి మరణించినా అవయవదానం ద్వారా జీవిస్తాడని తెలిపారు. ఆశ్రమంలోని విద్యార్థులందరూ బాగా చదువుకొని ఈ ఆశ్రమానికి, ఊరికి మంచి పేరు తేవాలన్నారు. సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు కావాలని చెప్పారు. మంచిగా శ్రద్ధగా చదివి ప్రయోజకులు కావాలని కోరారు. విద్యార్థులు ప్రయోజకులై చదువుకోవడానికి కష్టపడి విద్యార్థులకు మీ వంతు ఆర్థిక సహాయం చేయాలని సూచించారు. చాపరాల శ్రీనివాస కుమారి ఇటీవల చనిపోతూ నేత్రదానం, అవయవ దానం చేశారని, 40 సంవత్సరాల క్రితం సియల్‌యన్ దాసు నేత్ర దానం చేశారని చాపరాల ఇందిర గుర్తు చేశారు.

# ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు అని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం వినా యక్ నగర్ రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న ఆంజ నేయ స్వామి ఆలయం ధ్వజస్తంభ ప్రతిష్టా పన కార్యక్రమానికి ఆయన హజరైనారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దొమ్మాటి సంతోష్ ము తో పాటు కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్, ఎస్ ఆర్ ప్రసాద్
పిట్టల నాగరాజు, బి కే శ్రీనివాస్, గుండా నిరంజన్, వినోద్ యాదవ్, సంపత్ గౌడ్, సయ్యద్ బాయ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, ఇస్తారీ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

### మాజీ ఎమ్మెల్యే చింతల ఆరోపణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు అరెస్టును నిరసిస్తూ ఆదివారం హిమాయత్ నగర్ వై జంక్షన్ వద్ద బిజెపి శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి అరెస్టును ఖండించారు. ప్రతిపక్షాలపై ప్రభుత్వం చేపడుతున్న అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. రాజకీయ కక్ష సాధింపులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బిజెపి నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజకీయ అరెస్టులను వెంటనే మానుకోకుంటే తీవ్ర పరిణామాలు చవిచూడాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్నాథ్, అజయ్ కుమార్, వెంకటస్వామి, ప్రసాద్, కన్నా యాదవ్, , శ్రీధర్, వినోద్ యాదవ్, శ్యామ్ రాజ్ ,సూర్య ప్రకాష్ సింగ్, మాధవి, నర్సింగ్ గౌడ్, మల్లేష్, నర్సింగ్ ముదిరాజ్, అభిషేక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రి షో విజయవంతం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రైతుబడి అగ్రిషో ఇందిరాపార్కు వద్ద గల ఎన్టీఆర్ స్టేడియంలో 2 రోజులుగా సందడిగా సాగింది. ఏఐ ,టెక్నాలజీ, సౌరవిద్యుత్, ఆధునిక సాంకేతిక ప్రగతిని ఉపయోగింది వ్యవసాయాన్ని సులువుగా, ఎక్కువ దిగుబడి వచ్చేలా చేయడం కోసం దేశ, విదేశీ పరికరాలను ప్రదర్శనలో ఉంచారు.రీసెర్చి వంగడాలు,పెద్ద మిషన్లు,నేచురల్‌పెస్ట్,బయోమాస్ రకం గడ్డి, అధిక పాడి దిగుమతి కోసం,విత్తనాలు నాటడం,స్ప్రే, మిషన్లు,డ్రోన్లు--తదితర పరికరాలను ప్రదర్శించారు.రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మాజీ గవర్నర్ బండారుదత్తాత్రేయ హాజరై ఆధునిక వ్యవసాయ పరికరాలను, మిషన్లను చూసి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు.



# ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ అన్నారు. సంఘీభావంగా వారి నివాసంలో కలవడం జరిగిందని ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పోలీసులు అధికార పక్షానికి అండగా ఉంటూ పోలీసు వ్యవస్థకు ఉన్నటువంటి గౌరవాన్ని, ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెడుతున్న తీరు ఘోరం. రాష్ట్ర పార్టీ అధ్యక్షున్ని 12 గంటల పాటు గృహనిర్బంధం చేస్తూ, బాధితులను పరామర్శించడానికి వెళుతున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, రామచంద్ర రావు ను అరెసుప్ట చేసిన తీరును ఖండిస్తున్నాం. పోలీసు వ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరించాలి గానీ దుర్మార్గంగా వ్యవహరించకూడదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ అన్నారు. రామచంద్రరావును కలిసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తిక రెడ్డి, జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్ ఉన్నారు.

# కథక్ నృత్యం!!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ కురుగంటి కళాక్షేత్రం నృత్యగురువు డా.కే.కుందనిక కథక్‌నాట్యం సమ్మోహనంగా నిర్వహించారు. ప్రతభావంతంగా జరిగిన ఈ నృత్యవేడుక శ్రీశైల దేవస్థానంలో జరిగింది. రితిక, మోక్షిత, మోక్షిక ,రోజా, శ్రీజ,హంసిక ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



# క్యాన్సర్ పై సమరం..

## సైక్లింగ్‌తో చైతన్యం: అరీట్ హాస్పిటల్స్ 'సైక్లోతాన్' విజయవంతం




హైదరాబాద్, మేజర్ న్యూస్: నగరంలో క్యాన్సర్ పట్ల అవగాహన పెంచేందుకు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే లక్ష్యంతో అరీట్ హాస్పిటల్స్ నిర్వహించిన తొలి ఎడిషన్ 'సైక్లోతాన్' ఘనంగా ముగిసింది. ఆదివారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాల నుండి 450 మందికి పైగా కార్పొరేట్ ఉద్యోగులు, ఫిట్‌నెస్ ప్రేమికులు మరియు కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీసు కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ సైక్లోతాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి సామాజిక బాధ్యత గల కార్యక్రమాల ద్వారా క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించడంపై అవగాహన పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఫిట్‌నెస్‌ను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని" కోరారు. వైద్యుల సందేశం: డాక్టర్ విజయ్ కరణ్ రెడ్డి, రేడియేషన్ ఆంకాలజీ: "క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స సులభమవుతుంది. హాస్పిటల్ గోడలు దాటి ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించడమే మా లక్ష్యం. డాక్టర్ విజయేందర్ రెడ్డి (ఛైర్మన్, అరీట్ హాస్పిటల్స్): "సైక్లోతాన్ మొదటి ఎడిషన్‌కు వచ్చిన స్పందన చూస్తుంటే ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతోందని అర్థమవుతోంది. దీనిని ప్రతి ఏటా నిర్వహిస్తాం. ఈ కార్యక్రమంలో 'యూ టూ కాన్ రన్', హైదరాబాద్ సైక్లింగ్ రివల్యూషన్, హ్యాపీ హైదరాబాద్ వంటి సంస్థలు భాగస్వామ్యం వహించాయి. పాల్గొన్న వారందరికీ జ్ఞాపక పతకాలు అందజేశారు.

## కేపీహెచ్‌బీలో నందమూరి తారకరత్న జయంతి వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: నటుడు, నందమూరి కుటుంబ సభ్యుడు నందమూరి తారకరత్న జయంతి సందర్భంగా బాలయ్య యువసేన ఆధ్వర్యంలో కెపిహెచ్బి లో నివాళి కార్యక్రమం నిర్వహించారు. జెఎన్టియు సమీపంలో ఎన్.టి. రామారావు విగ్రహం వద్ద అభిమానులు, పార్టీ కార్యకర్తలు పుష్పాంజలి ఘటించి తారకరత్న సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, తారకరత్న నందమూరి అభిమానులతో సన్నిహితంగా మెలిగిన వ్యక్తిత్వం కలిగినవారని పేర్కొన్నారు. అనంతరం పాదచారులకు పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో అట్లూరి దీపక్, పవన్ మూర్ని, పొట్లూరి రామకృష్ణ, పొట్లూరి రాజేష్, చెరుకూరి రవి, దొప్పలపూడి మదన్ మోహన్, కోటేశ్వరరావు అత్తోట, గౌతం, మణిదీప్ బత్తుల, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలలో అత్యాధునిక 'గ్లాకోమా ఇనిస్టిట్యూట్' ప్రారంభం






హైదరాబాద్, మేజర్ న్యూస్: గ్లాకోమా చికిత్స, పరిశోధనల కోసం ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలలో అత్యాధునిక 'కళత్తూరు వేణుగోపాల్ రెడ్డి గ్లాకోమా ఇన్‌స్టిట్యూట్'ను దివంగత కళత్తూరు వేణుగోపాల్ రెడ్డి భార్య మల్లికా రెడ్డి తమ కుటుంబ సభ్యుల సమక్షంలో హైదరాబాద్‌లోని బంజారా హిల్స్, కల్లం అంజి రెడ్డి క్యాంపస్ లో ప్రారంభించారు. 'అకాడెమియా ఆప్తాల్మోలాజికా ఇంటర్నేషనలిస్' చైర్‌కు తాజాగా ఎన్నికైన డాక్టర్ శిరీషా సెంథిల్ ఈ సంస్థకు నేతృత్వం వహించనున్నారు. కళత్తూరు వేణుగోపాల్ రెడ్డి స్వయంకృషితో ఎదిగిన పారిశ్రామికవేత్త. పట్టుదల, సమగ్రత, సేవాతత్పరత కలిగిన వ్యక్తి. ఆయన స్వయంగా గ్లాకోమా వ్యాధితో పోరాడి, చివరికి ఆ వ్యాధి కారణంగా చూపు కోల్పోయారు. గ్లాకోమాపై అవగాహన కల్పించడంలోనూ చికిత్సలోనూ గత దశాబ్ద కాలంగా కళత్తూరు కుటుంబం (కుమారి కవిత కళత్తూరు, రవి కొల్లి నేతృత్వంలో) ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలకు అండగా నిలుస్తోంది. అందరికీ నాణ్యమైన చికిత్స, గౌరవప్రదమైన సేవలు అందాలన్న ఆయన ఆశయానికి ప్రతిరూపంగా నిలుస్తుంది. ఈ ఇన్‌స్టిట్యూట్ ద్వారా, భారతదేశంతో పాటు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలలో కూడా గ్లాకోమా చికిత్స సామర్థ్యాన్ని పెంపొందించడానికి, పరిశోధనలను ప్రోత్సహించడానికి కళత్తూరు కుటుంబం తమ నిబద్ధతను చాటుకుంది. ప్రపంచవ్యాప్తంగా కేవలం 100 మంది అత్యుత్తమ కంటి వైద్య నిపుణులకు మాత్రమే చోటుండే ప్రతిష్టాత్మక 'అకాడెమియా ఆప్తాల్మోలాజికా ఇంటర్నేషనలిస్' చైర్‌కు డాక్టర్ శిరీషా సెంథిల్ ఎన్నికయ్యారు. ఈ అకాడెమియా ఆప్తాల్మోలాజికా ఇంటర్నేషనలిస్ (ఏఓఐ) అనేది నేత్ర వైద్య రంగంలో ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత స్థాయి కలిగిన అంతర్జాతీయ సంస్థ. ప్రపంచంలోని అత్యంత ప్రతిభావంతులైన 100 మంది విద్యావేత్తలకు మాత్రమే ఇందులో సభ్యత్వం ఉంటుంది. నేత్ర వైద్య శాస్త్రంలో, చికిత్సా రంగంలో అంతర్జాతీయ స్థాయిలో విశేషమైన నాయకత్వాన్ని, నిరంతర ప్రతిభను కనబరిచిన వారికి మాత్రమే సభ్యత్వం లభిస్తుంది. డాక్టర్ శిరీషా సెంథిల్ ముఖ్యంగా పిల్లలలో వచ్చే గ్లాకోమా, సెకండరీ యాంగిల్-క్లోజర్ గ్లాకోమా, క్లిష్టమైన శస్త్రచికిత్సల నిర్వహణలో ఆధునిక అవగాహనను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు. ఒక క్లినిషియన్-సైంటిస్ట్‌గా ఆమె చేస్తున్న పరిశోధనలు, సాక్ష్యాధారిత చికిత్సా విధానం, రోగుల పట్ల ఆమెకు ఉన్న కారుణ్యం, తదుపరి తరం కంటి వైద్యులకు ఆమె అందిస్తున్న మార్గదర్శకత్వం అంతర్జాతీయంగా గుర్తింపు పొందాయి. ఈ ఘనతతో ఏఓఐలో ముగ్గురు ఫ్యాకల్టీ సభ్యులకు ప్రాతినిధ్యం లభించిన భారతదేశంలోని ఏకైక సంస్థగా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల నిలిచింది. ఇప్పటికే ఇందులో సభ్యులుగా ఉన్న డాక్టర్ గుళ్ళపల్లి ఎన్ రావు (గతంలో ఏఓఐ అధ్యక్షుడిగా పని చేశారు), డాక్టర్ ప్రశాంత్ గార్గ్ సరసన ఇప్పుడు డాక్టర్ శిరీషా సెంథిల్ చేరారు. ఈ గ్లోబల్ అకాడమీలో వీరి ఉనికి ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల క్లినికల్ కేర్, దూరదృష్టితో కూడిన నాయకత్వం, ప్రపంచవ్యాప్త ప్రభావం చూపే పరిశోధనల పట్ల ఉన్న అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. డాక్టర్ శిరీషా సెంథిల్ నియామకం అంతర్జాతీయ స్థాయిలో ఈ ఇనిస్టిట్యూట్ కీర్తిని మరింత పెంచడమే కాకుండా, నేత్ర సంరక్షణ, పరిశోధన రంగాలలో ఈ సంస్థ నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

## మాధవరం కృష్ణారావు - లక్ష్మిబాయి దంపతులకు శుభాకాంక్షల వెల్లువ



కూకట్‌పల్లి, మేజర్ న్యూస్: కూకట్‌పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లక్ష్మిబాయి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఆయన నివాసంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వచనాల మధ్య దంపతులకు పలువురు మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అతిథులు దంపతులకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా, తూముకుంట మాజీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, రామాలయ చైర్మన్ నాయినేని తులసిరావు, కంచనపల్లి నాగరాజు, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, రాజేష్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.


# 11 యేండ్లుగా సహెరీ భోజనం ఏర్పాటు

## - సంతృప్తి ఇస్తుందని బాబా ఫసియుద్దీన్ వెల్లడి



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. ముస్లీం కుటుంబాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని వారికి మనతో అయినంత వరకు సేవచేయలన్న తలంపుతో గత 11 యేండ్లుగా ప్రతీ రోజు సెహరీ భోజనం ఏర్పాటు తనకు ఎంతో సంతృప్తినిస్తుందని నగర మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ మాజీ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ వెల్లడించారు. రంజాన్ ఉపవాసదీక్ష 4వ రోజు ప్రారంభం సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున స్థానిక ముస్లీంలకు బాబా ఫసియుద్దీన్ సెహరీ భోజనం ఏర్పాటు చేశారు. వారితో కలిసి సహరీ పూర్తి చేసుకున్న అనంతరం బాబా మాట్లాడుతూ 11 సంవత్సరాల క్రితం ఉపవాస దీక్ష నిర్వహించువారి ఇబ్బందులు గ్రహించి ఈ ఉచిత సహెరీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టాము. నిత్యం 500 మంది వరకు పాల్గొంటున్న ఈ సేవా కార్యక్రమంలో హిందు, ముస్లీం అని తేడా లేకుండా అందరూ కలిసి విజయవంతం చేయడంతో బోరబండ డివిజన్ గంగాజమునా తహజీబ్, మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని బాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో డివిజన్ ప్రజలు, పలువురు కాంగ్రేస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## సోమజిగూడలో 24న యూని ఎక్స్‌పర్ట్ ఆధ్వర్యంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్




హైదరాబాద్: విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలని కలలుకంటున్న విద్యార్థులకు శుభవార్త. యూని ఎక్స్‌పర్ట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 24న సోమజిగూడలోని కార్యాలయంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహిఒచబడనుంది. అమెరికా, యూకే, కెనడా, ఆస్ట్రేలియాలో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది ఒక సువర్ణావకాశమని ఆపరేషన్ హెడ్ ఉమా తెలిపారు. ఈ ఫెయిర్‌లో 60కి పైగా విశ్వవిద్యాలయాలు పాల్గొననున్నాయి. విద్యార్థులకు ఉచిత కౌన్సిలింగ్, ప్రాసెసింగ్, స్పాట్ అడ్మిషన్లు, 60 శాతం వరకు స్కాలర్షిప్‌లు లభిస్తాయని తెలిపారు. యూనివర్సిటీ ఎంపిక, అప్లికేషన్ వివరాలు, వీసా గైడెన్స్, దుబాయ్‌లో పూర్తి సమయం ఉద్యోగాలతో చదువుకోవాలనుకుంటున్నారా దయచేసి ఈ కార్యక్రమానికి హాజరు అవ్వండి. మాక్ ఇంటర్వ్యూలపై అవగాహన కల్పించబడనుంది. మరిన్ని వివరాలకు 9912328645ను సంప్రదించవచ్చు.

# శస్త్రచికిత్స లేకుండానే... పక్షవాత బాధితులకు కొత్త జీవం



- సరికొత్త సాంకేతికత అందుబాటులోకి
- మాగ్నెటిక్ థెరపీతో మెరుగైన ఫలితాలు
- న్యూరో రిహాబిలిటేషన్‌లో ముందడుగు

సికింద్రాబాద్ మేజర్ న్యూస్ ; పక్షవాతం (బ్రెయిన్ స్ట్రోక్) వచ్చిన బాధితులు తీవ్రంగా బాధపడుతుంటారు. సరైన చికిత్స కోసం ఆస్పత్రుల చుట్టూ, రీహాబిలటేషన్ సెంటర్ల చుట్టూ తిరుగుతుంటారు. అయితే అధునిక సాంకేతికతతో బ్రెయిన్ స్ట్రోక్ బాధితులకు శస్త్రచికిత్స లేకుండానే సాంత్వన చేకూరుస్తున్నాయి. ఆదివారం కిమ్స్ హాస్పిటల్స్ న్యూరోసైన్సెస్ మరియు రిహాబిలిటేషన్ విభాగాలు, ఏరోబ్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు డెన్మార్క్‌కు చెందిన మాగ్వెంచర్ సంస్థల సహకారంతో నాన్-ఇన్వేసివ్ బ్రెయిన్ స్టిమ్యులేషన్‌పై, ముఖ్యంగా రిపిటేటివ్ ట్రాన్స్‌క్రానియల్ మాగ్నెటిక్ స్టిమ్యులేషన్ (ఆర్టిఎంఎస్ ) పై హ్యాండ్స్-ఆన్ ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌ను నిర్వహించాయి. దేశవ్యాప్తంగా దాదాపు 100 మంది న్యూరాలజిస్టులు, పెయిన్ స్పెషలిస్టులు, న్యూరో-రిహాబిలిటేషన్ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని, స్ట్రోక్ రికవరీ మరియు దీర్ఘకాలిక నొప్పి నిర్వహణలో ఆర్టిఎంఎస్ వినియోగంపై తాజాగా వచ్చిన మార్పులపై చర్చించారు. డెన్మార్క్‌కు చెందిన మాగ్వెంచర్ మెడికల్ అప్లికేషన్ స్పెషలిస్ట్ ప్రొఫెసర్ క్లాస్ మాథీసెన్ వర్క్‌షాప్‌ను పర్యవేక్షించారు. ఆయన వివరించినట్లుగా, ఆర్టిఎంఎస్ అనేది శస్త్రచికిత్స అవసరం లేకుండా, ఎంఆర్ఐ స్కాన్‌లలో ఉపయోగించే మాగ్నెటిక్ ఫీల్డ్‌ల తరహాలోనే మెదడులో పనిచేయని ప్రాంతాలను ఉత్తేజపరచే సాంకేతికత. ఈ లక్ష్యిత ఉత్తేజం ద్వారా ప్రభావితమైన నాడీ కణజాలాన్ని మళ్లీ చురుకుగా మార్చి, మెదడు సర్క్యూట్‌లను పునర్‌సమతుల్యం చేస్తుంది. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్స్ సెంటర్ ఫర్ రిహాబిలిటేషన్ డైరెక్టర్ డా. సుధీంద్ర వూటూరికి మాగ్వెంచర్ సంస్థ క్లినికల్ ట్రైనింగ్ పూర్తి చేసినందుకు సర్టిఫికేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా డా. సుధీంద్ర వూటూరి మాట్లాడుతూ, "పాత శాస్త్రీయ పరిజ్ఞానం మరియు వైద్యప్రయోగాల మధ్య గల అంతరాన్ని తగ్గించడం ఈ వర్క్‌షాప్ ప్రధాన లక్ష్యం. వైద్యులు ఆధారపూర్వకమైన, ఫలితాలిచ్చే విధానాలను అవలంబించి రోగులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించాం" అని తెలిపారు. లికిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ ు మేనేజింగ్ డైరెక్టర్ డా. భాస్కరరావు బొల్లినేని మాట్లాడుతూ, లి న్యూరో-రిహాబిలిటేషన్ రంగంలో



పరిశోధన, ఆధునిక సాంకేతికత, వైద్యుల శిక్షణకు కిమ్స్ కట్టుబడి ఉందన్నారు. "ఆర్టిఎంఎస్ వంటి ఆధునిక పద్ధతుల ద్వారా స్ట్రోక్ బాధితుల కోలుకునే అవకాశాలు పెరగడంతో పాటు, దీర్ఘకాలిక నొప్పులతో బాధపడుతున్న రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచగలుగుతాం" అని చెప్పారు. వర్క్‌షాప్‌లో నాన్-ఇన్వేసివ్ బ్రెయిన్ మాడ్యులేషన్‌కు సంబంధించిన లక్ష్యిత సాంకేతికతలు, దీర్ఘకాలిక నొప్పి మరియు ఇతర నాడీ సంబంధిత వ్యాధుల చికిత్సలో ఆర్టిఎంఎస్ వినియోగం, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా తక్షణ వైద్యసేవలు అందించే విధానాలు, న్యూరోస్టిమ్యులేషన్ ప్రభావం ఫంక్షనల్ రికవరీ మరియు జీవన నాణ్యతపై ఎలా ఉంటుందన్న అంశాలపై విస్తృత చర్చ జరిగింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, భద్రతా ప్రమాణాలు, ఫలితాలపై పెరుగుతున్న ఆధారాలతో ఆర్టిఎంఎస్ సమగ్ర న్యూరో-రిహాబిలిటేషన్ కార్యక్రమాల్లో కీలక సహాయక చికిత్సగా మారుతోంది.

# కస్టమర్లే బ్యాంకుకు నిజమైన బ్రాండ్ అంబాసిడర్లు

**ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి. మురళీకృష్ణ**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కస్టమర్లే బ్యాంకు కు నిజమైన బ్రాండ్ అంబాసిడర్లని, సెలబ్రిటీ ప్రచారాల కంటే కస్టమర్ల విశ్వాసమే బ్యాంకు బలం అని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి. మురళీకృష్ణ స్పష్టం చేశారు. ఆదివారం అబిడ్స్ లో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజియన్‌లో మెగా రిటైల్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. వి. మురళీకృష్ణ , జోనల్ హెడ్ హైదరాబాద్ కె. ధారాసింగ్ నాయక్ ఎన్జేఆర్ కనస్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. జనార్ధన్ రావు, క్రాంతి కనస్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ రవి పొలిశెట్టి లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణ మాట్లాడుతూ.. గృహలక్ష్మి హౌసింగ్ లోన్, హోమ్ లోన్స్, గోల్డ్ లోన్స్, వాహన రుణాలు వంటి పలు రిటైల్ రుణ పథకాలపై ప్రస్తుతం పోటీదారుల కంటే ఆకర్షణీయమైన తక్కువ వడ్డీ రేట్లు అందిస్తున్నామని ఆయన తెలిపారు. బ్యాంకుకు బలమైన (సీఏఎస్ఏ) నిధుల ఆధారం తగినంత లిక్విడిటీ కారణంగా రుణాల వడ్డీ రేట్లు వినియోగదారులకు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్జేఆర్ కన్స్ట్రక్షన్స్ ఎండీ ఎన్. జనార్ధన్ రావు తన అనుభవాన్ని పంచుకుంటూ, రూ.500 ప్రారంభ డిపాజిట్‌తో ఖాతా ప్రారంభించి, ప్రస్తుతం



రూ.100 కోట్లకు పైగా రుణ సౌకర్యాలు పొందుతూ, ఇతర బ్యాంకులతో సంబంధం లేకుండా ఎక్స్‌క్లూజివ్‌గా బ్యాంకుతోనే కొనసాగుతున్నానని తెలిపారు. క్రాంతి కన్స్ట్రక్షన్స్ ఎండీ రవి పొలిశెట్టి మాట్లాడుతూ గత 15 సం.రాలుగా బ్యాంకుతో అనుబంధం కొనసాగిస్తూ, తమ నిర్మాణ వ్యాపార వృద్ధిలో బ్యాంకు కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఇంటరాక్షన్ సెషన్‌లో ఖాతాదారులు బ్రాంచ్ మేనేజర్లు చూపుతున్న ప్రో-యాక్టివ్ కస్టమర్ సెంట్రిక్ దృక్పథాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేయిస్తా : మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జవహార్ నగర్ కాలనీలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేయిస్తానని మాజీ కార్పొరేట ర్ వై ప్రేమ్ కుమార్ హామీనిచ్చారు. ఆదివా రం జవహార్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి స్థానిక కమ్యూనిటీ హాల్ లోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కాలనీ వాసులు మాట్లాడుతూ, నేటికీ తమ కాలనీలో రోడ్లు డ్రైనేజీ పనులు పెండిం గ్ లో ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తి చేయాలని కోరారు. దీనికి స్పందించిన ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ కాలనీ వాసులు తన దృష్టికి తెచ్చిన సమస్యలన్నీ మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లి, ఆయన సహకారంతో పరి ష్కరించేలా తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం జోవహార్ నగర్ సొసై టీ వారి ఆధ్వర్యంలో కాలనీలో యోగాసనా లు స్టార్ట్ చేసి ఏడాది పూర్తి చేసుకున్న సంద ర్భంగా వారిని అభినందిం చారు. ఈ కార్యక్ర మంలో సొసైటీ సభ్యులు నారాయణ, శ్రీనివా స్ రెడ్డి, ముత్యం రెడ్డి, జాన్, కాశిరెడ్డి, వై బీఆర్ కె ప్రసాద్, పద్మావతి, మల్లేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## అనాధ పిల్లలకు అల్పాహారం వితరణ



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః కృష్ణ గోపాల్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో అజిత్ దిద్వానియా - లలితా దిద్వానియాల 50వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అనాధ పిల్లలకు హాస్టల్‌లో అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ పాల్గొని పిల్లలకు సేవ చేసే అవకాశం దేవుడు మనకు ఇచ్చినందుకు మన సమాజం అదృష్టవంతులన్నారు. కార్యదర్శి సచిన్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, కోశాధికారి కుష్ అగర్వాల్, ఇతర సభ్యులు సిద్దార్ద్ పాల్కం, పాకా సతీష్, సునీల్ దారాడే, కుశాల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

శారదానగర్ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో

## ఘనంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః వనస్థలిపురం శారదానగర్‌లోని శ్రీ పంచముక ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో జీర్ణోదార సంప్రోక్షణ మూడు రోజుల కార్యక్రమాలు ప్రారంభమై ఆదివారం మధ్యాహ్నం అన్న సమారాధనతో అత్యంత ఘనంగా ముగిశాయి. భక్తి శ్రద్దలతో హనుమాన్ మూలమంత్ర, మన్యుసూక్త తో హవనం, మూలవిరాట్ విగ్రహంకు కళాన్యాసం - వివిధ క్రతువులు ఇంటి ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. మధ్నాహ్నం సంప్రోక్షణ అనంతరం షడ్రసోపేతమైన అన్న సమారాధన జరిగింది. సుమారు రెండు వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొని అన్న ప్రసాదం స్వీకరించారు. తిరుపతి వేదిక్ యూనివర్శిటి ప్రొఫెసర్ శ్రీ మాన్ పిటిజి భరత్ శేఖరాచార్యుల వారి ఆధ్వర్యంలో మూడు రోజుల క్రతువును వారి శిష్యులు ఆగమ పండితులు, హర్షవర్దన్, చేతన్, శ్రీ హరి, రంజిత్ పూజాధికారులు నిర్వహించారు. పూర్తిస్థాయిలో పూజా కార్యక్రమాన్ని ఆలయ పూర్వ అధ్యక్షులు డాక్టర్ శిరిపురపు అప్పారావు స్వయంగా పర్యవేక్షించారు. =

## ఘనంగా బిజెపి సారంగపాణి జన్మదిన వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే సారంగపాణి జన్మదినం సందర్భంగా సీతాఫలమండి రెయిన్‌బో హాస్టల్ అనాధ ఆశ్రమంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి విద్యార్థుల నడుమ కేక్‌ను కట్ చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పోస్టల్ ఉద్యోగుల హక్కులు సంక్షేమంపై ఉద్యోగుల ధర్నా!

## పీజేసీఏ ఆధ్వర్యంలో ధర్నాలో పాల్గొన్న పోస్టల్ ఉద్యోగులు




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః అన్ని పోస్టల్ యూనియన్లు ,పోస్టల్ ఉద్యోగులు కలసి పోస్టల్ జాయింట్ కౌన్సిల్ ఆఫ్‌యాక్షన్-పీజేసీఏ ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో తమ డిమాండ్ల సాధన కై ధర్నా నిర్వహించారు. పోస్టల్‌వ్యవస్థను రద్దు చేయాలనే ఉద్దేశ్యంతోనే కొత్త విధివిధానాలతో అన్ని కేటగిరీల్లోని పోస్టల్ ఉద్యోగులను సంస్థ వేధింపులకు గురిచేయడం, అశాస్త్రీయమైన టార్గెట్స్ పెట్టడం జరుగుతుందని పోస్టల్ ఉద్యోగులు, నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. సుమారు వెయ్యిమందికి పైగా ఉద్యోగులు ధర్నాలో పాల్గొనడం విశేసం.ఎం.క్రిష్ణ, ఎం.మధుసూదన్‌రావు,ఎస్‌కే లాల్‌మియా,వివిధ ఉద్యోగసంఘాల నేతలు పోస్టల్ ఉద్యోగుల డిమాండ్లకు సంఘీభావం తెలిపారు. ఉద్యమం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఐక్యంగా పోస్టల్ ఉద్యోగులు ఉద్యమించాలని నేతలు పిలుపునిచ్చారు. కంబైన్ డ్యూటీ వెంటనే రద్దు చేయాలని,సెలవు ,ఖాజీ పోస్టులకు కంటింజెంట్‌లను తక్షణమే నియమించాలని పీజేసీఏ డిమాండ్ చేసింది.ఇప్పటివరకు ప్రారంభించిన డెలివరీ సెంటర్లకు ఈ-బైక్‌లను వెంటనే ఇవ్వాలని ఉద్యోగులు కోరారు. డెలివరీ సెంటర్లలోడైరెక్టరేట్ ఆదేశాల ప్రకారం అన్ని వసతులు కల్పించి ఈబైకులు ఇచ్చిన తరువాతనే కొత్తవి ప్రారంభించాలని డిమాండ్‌చేసారు.డైరెక్టరేట్ ఆదేశాల ప్రకారం పని భారాన్ని తగ్గించాలని కోరారు. అన్యాయమైన పని ఒత్తిడి,అసాధ్యమైన టార్గెట్లను నిలిపివేయాలని ఉద్యోగులు డిమాండ్ చేసారు. పోస్టుమెన్, ఎంటీఎస్ సిబ్బందిపై వేధింపులు , అనవసర ఒత్తిడిని ఆపాలని కోరారు ఇప్పటివరకు పనిచేసిన కంటెజెన్స్‌కు వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు.సురక్షితమైన పనివాతావరణం, అవసరమైన పరికరాలు (రైన్‌కోట్/బ్యాగ్/షూస్),డెలివరికి అవసరమైన టూల్స్ ఇవ్వాలని కోరారు. పోస్టమెన్ ఎంటీఎస్ సిబ్బందికి సంబంధించిన సమస్యలపై స్పష్టమైన విధాన నిర్ణయాలు తీసుకోవాలని ఉద్యోగులు కోరారు.పెండింగ్ బిల్స్,డ్యూస్‌ను వెంటనే చెల్లించాలని , పోస్టల్‌వ్యవస్థను రక్షించాలని, ఉద్యోగుల హక్కులకు రక్షణ కల్పించాలని కోరారు అశోక్,సీహెచ్ వెంకటయ్య, వై.ప్రసాద్,శ్రీకాంత్, శ్రవణ్, ఎంఎస్ బేగ్, బండిజయరాజు,వెంకటేశ్వరరావు, కిషన్‌లు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి నియోజకవర్గ పెరిక కుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

## పెరిక సంఘం మల్కాజిగిరి నియోజకవర్గం అధ్యక్షునిగా దిద్దిరాజు నియామకం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పెరిక పురగిరి క్షత్రియ కులస్తులు అన్ని రంగాలలో రాణిం చాలని పెరిక పురగిరి క్షత్రియ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ అన్నారు. శనివారం రాత్రి న్యూ మిర్జాలగూడ లోని దిడ్డి రాజు నివాసంలో గ్రేటర్ హైదరా బాద్ అధ్య క్షుడు డాక్టర్ బొలిశెట్టి సతీష్ వర్మ అధ్యర్యంలో పెరిక సంఘం మల్కాజిగిరి నియోజక వర్గం సర్వసభ్య సమావేశం జరి గింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షులు గటిక విజయ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, విశిష్ట అతిథులుగా గ్రేటర్ హైదరా బాద్ ప్రధాన కార్యదర్శి రాందేని నారాయణ, ఆర్థిక కార్యదర్శి గోపతి రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బిట్టు మల్లికార్జునరావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామినేని వెంకటే శ్వర్లు (ఆర్ వీ), రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు దాసరి జయప్రకాష్, రాష్ట్ర యువ జన విభా గం చీఫ్ అడ్వైజర్ మాడిశెట్టి శ్రీధర్, రంగారెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శి మేకల మహేష్ తది తరులు హజరైనారు. ఈ సమా వేశంలో మల్కాజిగిరి నియోజకవర్గం పెరిక సంఘం నూతన అధ్యక్షులుగా దిడ్డి రాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గా గోళ్ల రాజశేఖర్, అసోసియేట్ అధ్యక్షులు గా మంచాల సురేష్, ప్రధాన కార్యదర్శి మైదం శెట్టి శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి తోట రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సింగతి శశికు మార్ ను నియమించారు. అనంతరం వారిని రాష్ట్ర కమిటీ నాయకులు, నియోజకవర్గ సంఘ నేతలు పూలమాలలు, శాలువాలతో ఘనం గా సత్కరించి శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం నేతలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు

# సినిమా పాట తక్కువేమీ కాదు! ః సినీకవి మౌనశ్రీమల్లిక్

## ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే పాటలు రావాలి-ప్రజాకళాకారులు

## ప్రేక్షకుల్లో కూర్చొని ప్రజాగాయకుల పాటలకు 'ఈలవేసి' సందడి చేసిన ఎమ్మెల్సీ గోరటి వెంకన్న!!

ముషీరాబాద్,మేజర్ న్యూస్ ఃఆధునిక తెలుగు సాహితీవేత్తలకు తీసిపోనివిధంగా అంతే ప్రతిభతో తెలుగు సినిమాపాటల రచయితలు సాహిత్యాన్ని రాస్తున్నారని సినిమాపాటల రచయితలను గౌరవించాలని,తేలిక చేయవద్దని అత్యంత ప్రతిభాసామర్థ్యాలు ఉంటేనే సినిమా గీత రచయితలుగా రాణిస్తారని ప్రముఖ సినీగేయ రచయిత మౌనశ్రీమల్లిక్ అన్నారు. సినిమా కవులుకూడా సామాజిక స్పృహతో కూడిన ప్రగతిశీల కవిత్వాన్ని సృజిస్తారన్నారు.దోమలగూడ ఏవీ కాలేజీ కవి తంగిరాల చక్రవర్తి ప్రాంగణంలో తెలంగాణసాహితీ సంస్థ దశాబ్ది వేడుకల్లో పాటల ప్రస్థానంపై ఆయన చర్చా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజానాట్యమండలి 'పాటల ఫిరంగి' పల్లెనర్సింహా మాట్లాడుతూ గోరటివెంకన్న, నంధినిసిధారెడ్డి, గద్దర్‌ఇతర ప్రజాకవులు రాసిన పాటలను పాడి వారు చూపిన బాటలో తాము శిక్షణ పొంది ప్రజాకళాకారులుగా ఎదిగామన్నారు. ప్రజాఉద్యమాలపాటలు, ఎర్రజెండా పోరాట యోధుల త్యాగాల గీతాలు పాడినప్పుడు వచ్చిన ఆనందం మరేపాటకు రాదని అన్నారు.సాహిత్యాన్ని అందించిన రచయితలకు ఆయన కృత జ్ఞతలు తెలిపారు. రచయిత, గాయకుడు కల్సినపుడే మంచి పాటలు వస్తాయన్నారు.ఎమ్మెల్సీ గోరటి వెంకన్న వెంటనే స్పందిస్తూ తన పాటలు పల్లె నర్సింహా గొంతులో బాగా వొదుగుతాయని ఆయన పాడటం వల్లే తమ పాటలకు పాపులారిటీ వచ్చిందని అభినందించారు. పల్లె నర్సింహా గోరటి పాటలను, విప్లవగీతాలను ఆలపించి సభను ఉర్రూతలూగించారు.ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారుడు అనేదానికన్నా కామ్రేడ్ అనిపించుకోవడంలోనే తనకు ఆనందం ఉందని పల్లెనర్సింహా పేర్కొన్నారు. ఈ పదేళ్ళలో పాట తన కేంద్రక స్థానం నుండి తప్పుకుందని కేవలం యూట్యూబ్‌లకే డీజేలకు,వినోదానికి పరిమతమైందని ఆవేదన చెందారు.డాక్టర్ అనిత (మహాత్మాగాంధి యూనివర్సిటీ) మాట్లాడుతూ తాను డిగ్రీ చదివే సమయంలో అరుణోదయ విమలక్కతో కల్సి 'మిత్ర' పాటలను పాడుతూ తెలంగాణ ఉద్యమంలో మమేకమవడం జరిగిందన్నారు. పాటకు, తెలంగాణ కు విడదీయలేని బంధం ఉందని, యూనివర్సిటీ స్థాయిలో పాటను పాఠ్యాంశంగా పెట్టాలనే తన కృషి అమలుకు వచ్చిందన్నారు. పదేళ్ళల్లో ప్రజలచైతన్యానికి




అవసరమైన పాటలను మనం అందించామా?లేదా ?అనేది ప్రతి పాటల రచయిత ఆలోచించి తమ బాధ్యతగా మంచి సాహిత్యాన్ని , పాటలను ప్రజలకు ఇవ్వాలని కోరారు.బండి సత్తన్న మాట్లాడుతూ ప్రజాకవులను గుర్తించి ప్రోత్సహిస్తే మంచి పటలను వస్తాయన్నారు.సాంబరాజు యాదగిరి మాట్లాడుతూ పలు పాటలను పాడారు.ఎమ్మెల్సీ గోరటి వెంకన్న విజిలేస్తూ స్పందించడం విశేషం. మతవిద్వేషాలు మాని ప్రజలు సామరస్యంతో ఉండాలని యాదగిరి కోరారు. తెలంగాణఉద్యమంలో పాటలు రాసిన ,పాడిన కవులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేసే ప్రభుత్వ సాంస్కృతిక సారథి కవులుగా మారిపోయారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే పాటలు, సామాజిక రుగ్మతలపై ప్రజల్ని చైతన్యం చేసే పాటలు రావాలని ప్రజాకళాకారులు అభిప్రాయపడ్డారు. ప్రజలతో ఉన్నవాళ్ళే ప్రజాకళాకారులని వారు అన్నారు. కోట్ల వెంకట లక్ష్మమ్మ, పాల్గొన్నారు. సీనియర్‌సాహితీవేత్తలు నందిని సిధారెడ్డి, నాళేశ్వరం శంకరం, నరహరి ,కటుకోఝ్వల ఆనందాచారి, యాకూబ్ , అనంతోజు మోహనకృష్ణ, సలీమా, ఉరిమళ్ళ సునంద, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి , నల్గొండ, ఖమ్మం , తెలంగాణ జిల్లాల నుండి సాహితీకారులు ఎ ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## ప్రాజెక్ట్ అమృత్‌లో భాగంగా అంబర్ చెరువు శుభ్రత కార్యక్రమం




హైదర్‌నగర్, మేజర్ న్యూస్, హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబర్ చెరువు కట్టపై సంత్ నిరంకారి మిషన్ ఆధ్వర్యంలో 'ప్రాజెక్ట్ అమృత్' కార్యక్రమం నిర్వహించారు. "స్వచ్ఛమైన జలం -- స్వచ్ఛమైన మనస్సు" అనే నినాదంతో, పూజ్య సద్గురు మాతా సుదీక్షా జీ మహారాజ్ దివ్య ఆదేశాల మేరకు నాల్గవ దశగా చేపట్టిన ఈ కార్యక్రమంలో చెరువు పరిసరాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదర్‌నగర్ తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, అల్విన్ కాలనీ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై, సంత్ నిరంకారి చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జల వనరుల సంరక్షణ సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొన్నారు. నదులు, సరస్సులు, చెరువులు, బావులు వంటి సహజ జల వనరులను కాపాడేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిరంజన్ గౌడ్, గోపాల్, షౌకత్ అలీ మున్నా, లింగం, సత్తయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంత్ గాడ్గే బాబా సంఘసంస్కర్త

- సామాజిక సంస్కరణ పితామహుడు
- సామాజిక సేవా తత్పరులు
- అణగారిన వర్గాల కోసం నిరంతర కృషి
- అసమానతలను రూపుమాపడానికి ఎంతో కృషి చేశారు
- ఆయన జీవితం సామాజిక సేవకు అంకితం
- మన ఆలోచన సాధన సమితి "మాస్" వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు



హైదరాబాద్, మేజర్ న్యూస్: స్వచ్ఛభారత్ పితామహుడు సంత్ గాడ్గే బాబా 150 వ జయంతి సందర్భంగా మన ఆలోచన సాధన సమితి మాస్ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెదవుర బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వ్యవస్థాపక అధ్యక్షులు ఖడ్గం నర్సింగ్ రావు ముఖ్యఅతిథిగా హాజరై బాబా చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. వ్యవస్థాపక అధ్యక్షులుకటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ భారతదేశ సామాజిక సంస్కరణ చరిత్రలో ఆజరామమైన వేరే సంతు గాడ్గే బాబా అని పేర్కొన్నారు. ఆయన జీవితం మొత్తం సామాజిక సేవకే అంకితమైందని తెలిపారు. సమాజంలో ఉన్న అజ్ఞానం ఆ స్వచ్ఛత అసమానులలను తొలగించేందుకు నిరంతరం కృషి చేశారని అన్నారు. పెద్దవూర బ్రహ్మయ్య మాట్లాడుతూ శుభ్రత స్వేచ్ఛ విద్యతోనే ఏదైనా సాధించవచ్చు అని చెప్పిన మహానుభావుడు గాడ్గే బాబా బాబాగారు గ్రామాలకు వెళ్లేటప్పుడు అక్కడ ఉండే వీధులను దేవాలయ ప్రాంగాలను శుభ్రం చేస్తూ గానాలతో అందరికీ వివరించడం జరిగేది దళితులు పేదలు అనగారిన వర్గాల అభ్యున్నతకు కృషి చేసిన మహానుభావుడు బాబా 150 పైగా విద్యా సంస్థలు ధర్మశాలలు అనాధాశ్రమం గోశాలలు మహిళల కోసం మహిళా భవనాలు విద్యార్థి వసతులు మొదలగు నిర్మాణాలు నిర్మించినట్లు తెలిపారు. గాడ్గే బాబాని అంబేద్కర్ గురువుగా భావించేవారన్నారు. ఆయన స్ఫూర్తితోనే యువత ముందు కావాలని పెద్దవూర బ్రహ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం నరసింహ గౌడ్, పూస నరసింహ, కోలా భాస్కర్, ఆవుల వెంకట యాదవ్, నేరెళ్ల దేవేందర్, కోరంగి దుర్గారాణి, బచ్చురబోయిన శ్రీనివాస్, యాదవ్, చుక్కల సత్యనారాయణ, పోల్కం లక్ష్మీనారాయణ ముదిరాజ్, సామ పృథ్వీరాజ్ ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, మారోజు రాజు, గోద లింగస్వామి గౌడ్, భగవాన్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలి

- తెలంగాణ పునర్నిర్మాణం కోసం పని పనిచేస్తాం
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- ఆత్మగౌరవం, ఉద్యమకారుల ఆశలు నెరవేర్చారు
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమ కారుల అంశాన్ని అజెండాగా మార్చింది తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం. ఉద్యమ కారులారా నేడు అనేక మంది వివిధ పేర్లతో ఉద్యమ కారుల గురించి మాట్లాడుతున్నారు.కానీ వీళ్ళంతా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో తెలంగాణ ఉద్యమ కారుల అంశాన్ని చేర్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినంక వివిధ సంఘాల పేర్లతో మాట్లాడుతున్న వాళ్ళు. కొంత మంది వ్యక్తులుగా 2023 ఎన్నికల్లో మాట్లాడి ఉండి ఉండచ్చు.కానీ మాజీ ముఖ్య మంత్రి గా ఉన్నప్పుడే 9 సంవత్స రాలు క్రితం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ను ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నినదించిన ఏకైక మొట్ట మొదటి సంఘం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్. గత ప్రభుత్వ హాయంలోనే ప్రభుత్వం లోనే ఉద్యమ కారుల ఆత్మ గౌరవం సంక్షేమం కోసం ఉద్యమం చేసిన సంఘం. ఎన్నో రూపాల్లో ఎన్నో కార్యక్రమాలు చేస్తూ 33 జిల్లాల తెలంగాణ ఉద్యమ కారుల ను ఐక్యం చేసిన సంగతి ప్రతి ఉద్యమ కారునికి తెలుసు. రేవంత్ రెడ్డి ఎంపీ గా ఎన్నికైన సమయం లోనే ఆయనతో ఉద్యమ కారుల అంశాన్ని చర్చించటం జరిగింది. టిపిసిసి అద్యక్షుడు అయిన తర్వాత అనేక సార్లు కలిసి చర్చించటం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చైర్మన్ శ్రీధర్ బాబుతో చర్చించి మేనిఫెస్టో లో తెలంగాణ ఉద్యమ కారుల అంశాన్ని చేయించటం జరిగింది.33 జిల్లాలు 7.8 సార్లు తిరిగి చైతన్య యాత్రలు సదస్సు పాద యాత్రలు చేసి ఉద్యమ కారుల అంశాన్ని అజెండాగా మార్చిన ఘనత తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ కే చెందుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి సంపూర్ణ మద్దతు ప్రకటించి ఉద్యమకారుల మద్దతు కూడగట్టటము జరిగింది.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినంక కూడా ఇచ్చిన హామీలను అమలు చేయాలని 33 జిల్లాలు తిరుగుతూ అనేక కార్యక్రమాలు చేయటం జరిగింది. హైదరాబాద్ లో రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ని ముఖ్య అతిథిగా ఆహ్వానించి వేలాది మంది తో సదస్సు నిర్వహించి హామీల అమలు కోసం వత్తిడి తేవాలని పొన్నంని కోరటం జరిగింది. వేలాది మంది తో ఉద్యమ కారుల ప్లీనరీ నీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంత రావు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను ఆహ్వానించి ఉద్యమ కారుల హామీల అమలు కోసం వత్తిడి తేవాలని కోరటం జరిగింది. గత 2 సంవత్సరాల గా ప్రభుత్వం పై వత్తిడి తేవాలని రేవంత్ రెడ్డి కి లేఖలు రాహుల్ గాంధీ కి లేఖలు వేలాది మంది తో పంపించటం జరిగింది.నేడు తెలంగాణ ప్రభుత్వం ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీల అమలు కోసం ఒక కమిటీ ను ఏర్పాటు చేస్తుంది. అంటే దానికి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ నాయకులు నాయకురాలు కృషి ఎంతో ఉంది.అందరూ మరచి పోయిన తెలంగాణ ఉద్యమ కారుల అంశాన్ని అజెండా గా మార్చినము కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టించినం నేడు హామీల అమలు ను ప్రారంభించుకోబోతున్నాము ఇది 100 కి 100 శాతం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఉద్యమం ఫలితమే.ఒక అంశాన్ని అజెండా గా మార్చటం మేనిఫెస్టో లో పెట్టించటం సులభంగా అయ్యేది కాదు. ఒక ఉద్యమం ఉంటేనే అవుతుంది.మరచి పోయిన ఉద్యమ కారుల అంశాన్ని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టటానికి ప్రధాన కారణం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఉద్యమ ఫలితమే.నేడు అమలును ప్రారంభించటం కూడా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఉద్యమ ఫలితమే.అంశాన్ని అజెండా గా మార్చిన తర్వాత అనేక మంది మాట్లాడ వచ్చు .మాట్లాడినందుకు స్వాగతం పలుకుదాము.కానీ ఎవరు మాట్లాడని సమయంలో నోరు విప్పని సమయం లో మరచి పోయిన సమయంలో తెలంగాణ ఉద్యమ కారుల కోసం గొంతు ఎత్తింది తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ అనేది ఎవరు కాదన లేని వాస్తవం.పెద్ద పెద్ద నాయకులే ఉద్యమ కారుల ను మరచి పోయిన సమయంలో గొంతు ఎత్తింది తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్.నేడు అనేక మంది మా వల్లనే ఉద్యమ కారుల హామీల అమలు గొప్పగా చెప్పు కోవచ్చు కానీ 9 సంవత్స రాలు గా ఎవరు తెలంగాణ ఉద్యమ కారుల కోసం ఉద్యమాలు చేస్తున్నారో ప్రతి తెలంగాణ ఉద్యమ కారుల కి తెలుసు.కష్టపడకుండా గుర్తింపు రాదు. ఈ సందర్భంగా ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీధర్ బాబు, వివేక్ వెంకట స్వామి లకు ధన్యవాదాలు తెలిపారు. ధన్య వాదాలు తెలియ చేస్తున్నాం. తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మ గౌరవం సంక్షేమం సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ తెలంగాణ పునర్ నిర్మాణం మా లక్ష్యం.

# వివాహ వేడుక



ముషీరాబాద్,మేజర్న్యూస్ : ఫోటో జర్నలిస్టు గడసంతల శ్రీనివాస్,సుమతి దంపతుల కుమార్తె వైజయంతి–చంద్రశేఖర్‌ల వివాహవేడుక ఉప్పల్ నారపల్లిలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గ్రంథాలయ సంస్థ పూర్వ ఛైర్‌పర్సన్ కే.ప్రసన్నారామ్మూర్తిముదిరాజ్, బీఆర్ఎస్‌నేత రోహిత్‌లు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఆందోళన కలిగిస్తున్న లవ్ జిహాద్ ..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : లవ్ జిహాద్ కు యువత బలి కావద్దని, దేశంలో ప్రస్తుతం మోసపూరిత వివాహాలు, బలవంతపు మతమార్పిడులు ఆందోళన కలిగిస్తున్నాయని బిజెపి సెంట్రల్ జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కేశ బోయిన శ్రీధర్ పేర్కొన్నారు. యువతను రక్షించేందుకు వివాహ నమోదు ప్రక్రియను మరింత పారదర్శకం చేయడానికి కొన్ని రాష్ట్రాలు కఠిన నిబంధనలు తీసుకొస్తున్నాయని అన్నారు. వీటినే తెలంగాణ రాష్ట్రంలో కూడా పాటించేలా చూడాలని కోరారు. వివాహ నమోదు ప్రక్రియలో పారదర్శకత, తల్లిదండ్రులకు సమాచారం ఉండే విధానం ఉండాలన్నారు. మోసం, బలవంతం నకిలీ గుర్తింపులను అరికట్టే చట్టాలు, యువత భద్రతకు స్పష్టమైన రక్షణలు కల్పించడం వంటివి పాటించాలని సూచించారు. యువత వ్యక్తిగత స్వేచ్ఛకు వ్యతిరేకం కాదని.. మోసం జరిగితే, బలవంతం జరిగితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై తెలంగాణ ప్రభుత్వం కూడా స్పష్టమైన విధానములో వ్యవహరించాలని మీడియాతో మాట్లాడుతూ కోరారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

## మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.ఆదివారం డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీ లో ఎస్ కె ఎం డెవలపర్స్, అగస్త్య హోమ్స్, సంస్కార ప్రాజెక్ట్స్, ఆర్ కె చారిటబుల్ వారి ఆధ్వర్యంలో, మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్య సేవలు అందించడం చాలా అభినందనీయమని తెలిపారు. మారుతున్న జీవనశైలి, పర్యావరణం పరిస్థితుల కారణంగా ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్న నేపథ్యంలో ఇలాంటి వైద్య శిబిరాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచిస్తూ, ప్రతిరోజూ కనీసం 40 నిమిషాలు వ్యాయామం, యోగా, ధ్యానం లేదా నడక చేయాలని, తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. అలాగే ఆల్కహాల్, పొగాకు ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనారోగ్యంగా ఉన్నప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి వారి సూచనలు పాటించాలని తెలిపారు. సమయపాలన పాటిస్తూ ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారు మోహన్ ముదిరాజ్, వైద్య శిబిరం నిర్వాహకులు కరీముల్లా, ప్రశాంత్ రెడ్డి, వెంకట రమణ, రామకృష్ణ, వైద్య సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మాధవరం కాంతారావు జన్మదిన వేడుకలు



కూకట్‌పల్లి, మేజర్ న్యూస్: కూకట్‌పల్లి నియోజకవర్గం, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్, కూకట్‌పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాధవరం కాంతారావు జన్మదిన వేడుకలు బాలాజీ నగర్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. బిజెపి బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు గండు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో, “11 సంవత్సరాల మోడీ సుపరిపాలన” జిల్లా జాయింట్ కన్వీనర్ నర్వ పవన్ పర్యవేక్షణలో మేడ్చల్--మల్కాజ్గిరి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్ కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్టాండ్ వద్ద కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంతారావుకు శు భాకాంక్షలు తెలుపుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ, డివిజన్ స్థాయి బిజెపి, బిజెవైయం నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, హిందూ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, మత సామరస్యానికి ప్రతీకగా నిలించిందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని యూత్ కాలనీలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నది ఉపవాసాల ముఖ్యోద్దేశం అని ఆయన అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష లో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్తర్,చాంద్ పాషా, మన్సూర్, రాము, అన్వర్,తైసిన్, కాజా,అజార్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# గౌరవించుకుంటూ ముందుకు!: జ్వలిత




**ముషీరాబాద్ మేజర్ న్యూస్ :** పరస్పరం గౌరవించుకుంటూ ఒకరి రచనలు మరొకరు చదువుకుంటూ స్త్రీవాద రచయిత్రులు సమాజానికి సాహిత్యాన్ని ఇవ్వాలని ప్రముఖ రచయిత్రి జ్వలిత పేర్కొన్నారు. తెలంగాణ సాహితీ- దశాబ్ది ఉత్సవాల్లో జ్వలిత ప్రసంగించారు. కొత్త తరం స్త్రీవాద రచయిత్రులు రావాలని ఆమె కోరారు. మహిళలు ఉన్నంతవరకు వారి సాహిత్యం వర్ధిల్లుతుందని అన్నారు. మహిళలే సంపాదకులుగా వస్తున్న పత్రికల వివరాలను తెలిపారు. బహిళ - త్రైమాస పత్రిక తన సంపాదకత్వంలో సొంతగా వస్తుందని తెలిపారు. సలీమా ఓల్గా డా. అమృత లత ఉప్పల పద్మ సునంద సంధ్య విప్లవ్ రూప రుక్మిణి సుమిత్రాఅనంద్ నస్రీన్ ఖాన్ - అంతరంగ విశ్లేషణ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తకావిష్కరణ నిర్వహించారు.:

# ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తా

### మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆలయాలు పురోభివృద్ధికి ఎల్లవ తన వంతు సంపూర్ణ సహకారం అందజేస్తానని వినాయక్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. ఆదివారం ఆమె, వినాయక్ నగర్ రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న ఆంజనేయస్వామి ఆలయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి హజర్రై, ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం,తీర్ధ ప్రసాదం అందుకున్నారు. ప్రత్యే క పూజకు హజరైన ఆమెను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మాటి సంతోష్, సీనియర్ నాయకులు ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు



## నాగర్ కర్నూల్ రజకులపై జరిగిన ఘటన లో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



హైదరాబాద్, మేజర్ న్యూస్: నాగర్ కర్నూల్ జిల్లాలో రజకులపై జరిగిన ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం చేయాలని మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో రజకులపై జరిగిన ఘటనను "మాస్" వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు తీవ్రంగా ఖండిస్తున్నారు. "మాస్" వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు మరియు పెదవుర బ్రహ్మయ్య రజక మాట్లాడుతూ నాగర్ కర్నూల్ లో జరిగిన సంఘటనను చాలా బాధను కలిగించింది ఒక చిన్న పాపను అమానుషంగా కాళ్లతో తొక్కి చంపిన ఈ సంఘటన ప్రజా స్వామ్య దేశంలో జరగడం అత్యంత దురదృష్టకరం అన్నారు. దీనిపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అగ్రకుల వర్గాల వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి నాన్ బెయిల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసే సెంటర్ జైలుకు పంపాలని సంబంధిత జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీని కోరారు. రాష్ట్రంలో ఇలాంటి దాడులు జరగకుండా పునరాత్వం కాకుండా ప్రభు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికీ వారి స్పందించకుంటే పెద్ద ఎత్తున వారి ఇంటి ముందే ధర్నాలు చేయడం జరుగుతుంది కావున వెంటనే స్పందించి వారికి తగిన న్యాయం జరగాలని కోరారు.

# దిల్‌సుఖ్ నగర్‌లో ఘనంగా ప్రారంభమైన వైశ్యరాజు జ్యూయలర్స్ నూతన షోరూమ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దిల్ కుష్ ఆభరణాలు, ఆహ్లాదకర ఆఫర్లతో దిల్ సుఖ్ నగర్,హైదరాబాద్ మెయిన్ రోడ్డులో వైశ్యరాజు జ్యూయలర్స్ వారి నూతన షోరూమ్ నేడు ఘనంగా ప్రారంభమైంది. ఈ శుభకార్యాన్ని ప్రముఖ సినీనటి అనుపమ పరమేశ్వరన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. మొదటి కొనుగోలును జామి భోజరాజు చేసి శుభారంభాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వైశ్యరాజు భద్రగిరి రాజు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఇది మా రెండవ బ్రాంచ్ కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే అద్భుతమైన డిజైన్లు, విస్తృత శ్రేణుల కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్‌గా అన్ని రకాల 22కెటి బంగారు ఆభరణాలపై ఫ్లాట్ 6% తరుగుకే ఆభరణాలును పొందవచ్చు. వివిఎస్ క్లారిటీ, ఇఎఫ్ కలర్, ఐజిఐ సర్టిఫైడ్ డైమండ్ క్యారెట్స్ రూ49,500 నుండి ప్రారంభం. అలాగే సాధారణ వెండి వస్తువులపై తరుగులేదు, మజూరీ లేదు జిఎస్టీని కూడా మీ తరపున మేమే చెల్లిస్తాం. అదనంగా కేజీ వెండి వస్తువుల కొనుగోలుపై కెజీకి 15,000 వరకు తగ్గింపు. ఈ ఆఫర్ కొన్ని రోజులు మాత్రమే. ప్రతి ఒక్కరు షోరూముకు విచ్చేసి, ప్రత్యేక డిజైనర్ కలెక్షన్లు ఎంపిక చేసుకుని ఈ అద్భుత ఆఫర్లను వినియోగిం చుకోవాలని సంస్థ తరపున కోరారు. ఈకార్యక్రమంలో సంస్థ చైర్మన్ వైశ్యరాజు ఫల్గుణరాజు, డైరెక్టర్లు వైశ్యరాజు నరేశ్ రాజు, వైశ్యరాజు కిరణ్‌కుమార్ రాజు పాల్గొన్నారు.





సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌చార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072